గల్ఫ్‌లో దూస్‌గాం వాసి మృతి

■ నిచ్చెన పైనుంచి కింద పడడంతో ప్రమాదం

ప్రవీణ్‌కుమార్ (ఫైల్)

ఇందల్వాయి, జనవరి 3 : మండలంలోని దూస్‌గాం గ్రామానికి చెందిన ఎస్.ప్రవీణ్‌కుమార్ (30) గల్ఫ్‌లో మృతిచెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రవీణ్‌కుమార్ ఉపాధి కోసం ఐదేండ్లుగా ఎలక్ట్రిషియన్‌గా పనిచేస్తున్నాడు. సౌదీలో పనిచేస్తుండగా మంగళవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో నిచ్చెన విరగడంతో కింద పడి మృతిచెందాడు. ప్రవీణ్ కుమార్ మృతిచెందడంతో భార్య సమత, పిల్లలు అద్విత(9), వేదశ్రీ(6) కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మృతదేహాన్ని త్వరగా స్వదేశానికి రప్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కుటుంబీకులు కోరుతున్నారు.

ఉపాధ్యాయుడికి షోకాజ్ నోటీసు

■ జూలై 1 నుంచి విధులకు హాజరుకాకపోవడంతో..

నిజామాబాద్ స్పోర్ట్స్, జనవరి 3 : ఎలాంటి అనుమతి లేకుండా అనధికారికంగా విధులకు గైర్హాజరవుతున్న ఉపాధ్యాయుడికి ఫైనల్ షోకాజ్ నోటీస్ జారీ చేస్తూ జిల్లా విద్యాధికారి ఎన్‌వీ దుర్గాప్రసాద్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ధర్పల్లి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించే అబ్దుల్ ఖయ్యూం అనే ఉపాధ్యాయుడికి షోకాజ్ నోటీస్ జారీ అయ్యింది. సదరు ఉపాధ్యాయుడు గత 2022 జూలై 1 నుంచి విధులకు అనధికారికంగా గైర్హాజరవుతున్నాడని డీఈవో తెలిపారు. ఇప్పటికే పలు మార్లు నోటీసులు పంపినప్పటికీ ఎలాంటి వివరణ ఇవ్వలేదని పేర్కొన్నారు. దీంతో అబ్దుల్ ఖయ్యూమ్‌ను విధుల నుంచి ఎందుకు తొలగించకూడదో వివరణ ఇవ్వాలని కోరుతూ ఫైనల్ షోకాజు నోటీసు జారీ చేసినట్లు తెలిపారు. నోటీసు అందిన వారం రోజుల్లో వివరణ ఇవ్వని పక్షంలో శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని డీఈవో తెలిపారు.

దవాఖాన ప్రహరీ నిర్మాణానికి చర్యలు

నవీపేట, జనవరి3: స్థానిక ప్రభుత్వ దవాఖాన స్థలం ఖబ్జాకు గురికాకుండా అన్ని చర్యలు తీసుకుంటామని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు తెలిపారని ఎంపీపీ సంగెం శ్రీనివాస్ పేర్కొన్నారు. దవాఖాన స్థలం ఖబ్జాకు గురికాకుండా ప్రహరీ నిర్మాణం చేపట్టాలని కోరుతూ బుధవారం కలెక్టర్‌కు విన్నవించినట్లు ఎంపీపీ పేర్కొన్నారు. దవాఖాన ఆస్తులను కాపాడలని ఈనెల 2న నవీపేట సీఎచ్‌సీలో నిర్వహించిన దవాఖాన అభివృద్ధి, సలహా కమిటీ సమావేశంలో తీర్మానించి, ఈ మేరకు కలెక్టర్‌ను కలిసి సమస్యను విన్నవించినట్లు ఎంపీపీ చెప్పారు.

పాఠశాలకు మ్యూజిక్‌సెట్ అందజేత

వేల్పూర్, జనవరి 3: కుకునూర్ ఉన్నత పాఠశాలకు చెందిన బాల్యమిత్రులు పుప్పాల శ్రీనివాస్, బొగుడమీది భాస్కర్ మొబైల్ మ్యూజిక్‌సెట్, సౌండ్ బాక్స్‌ను బుధవారం అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు హరిచరణ్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

సైబర్ సేఫ్టీపై విద్యార్థినులకు అవగాహన

ముప్కాల్, జనవరి3: స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం పోలీసు బృందం ఆధ్వర్యంలో సైబర్ సేఫ్టీ అండ్ నేషనల్ సెక్యూరిటీ అంశాలపై విద్యార్థినులకు కల్పించారని ఎస్‌వో వినోద తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్సై సురేశ్, మహిళా కానిస్టేబుల్ రమని, కానిస్టేబుల్ సురేశ్, ఉపాధాయినులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 'ప్రజాపాలన'

నమస్తే తెలంగాణ యంత్రాంగం, జనవరి 3 : రాష్ట్ర ప్రభుత్వం వివిధ పథకాలను అర్హులకు అందజేసేందుకు చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం కొనసాగుతున్నది. జిల్లాలోని వివిధ మండలాలు, గ్రామాల్లో అధికారులు, సిబ్బంది ప్రజల నుంచి బుధవారం దరఖాస్తులను స్వీకరించారు. ఈ నెల 6వ తేదీ వరకు కార్యక్రమం కొనసాగుతుందని, అర్హులు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.

సాటాపూర్‌లో ప్రజాపాలన దరఖాస్తులను పరిశీలించిన అదనపు కలెక్టర్ చిత్ర మిశ్రా, జడ్పీ సీఈవో గోవింద్‌నాయక్

సిరికొండ మండలం చీమన్‌పల్లిలో దరఖాస్తులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ యాదిరెడ్డి

సిరికొండ మండలంలోని తాటిపల్లి, చీమన్‌పల్లి, కొండాపూర్, తూంపల్లి గ్రామాల్లో దరఖాస్తుల స్వీకరణను అదనపు కలెక్టర్ యాదిరెడ్డి పరిశీలించారు. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తుల వివరాలను అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు. చందూర్‌లో దరఖాస్తుల స్వీకరణను బాన్సువాడ నియోజకవర్గ నోడల్ అధికారి కొండల సింహాచలం పరిశీలించారు. దరఖాస్తు ఫారాల కొరత లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. అనంతరం ప్రాథమిక సహకార సంఘాన్ని పరిశీలించారు. రెంజల్ మండలం సాటాపూర్‌లో ప్రజాపాలన దరఖాస్తులను అదనపు కలెక్టర్ చిత్ర మిశ్రా, జడ్పీ సీఈవో గోవింద్‌నాయక్ పరిశీలించారు. బోధన్ మండలం బెల్లాల్‌లో కొనసాగుతన్న ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని జిల్లా పంచాయతీ అధికారి జయసుధ పరిశీలించారు.

బోధన్‌లో కొనసాగుతున్న ప్రజాపాలన కేంద్రాలను మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మావతి, కమిషనర్ ఎండీ ఖమర్ అహ్మద్ పరిశీలించారు.


చందూర్‌లో దరఖాస్తును స్వీకరిస్తున్న అధికారులు

బోధన్ మండలంలోని బెల్లాల్‌లో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా పంచాయతీ అధికారి జయసుధ

గవర్నర్ చేతుల మీదుగా 'బహుజన మహిళ కలలు' పుస్తకావిష్కరణ

నిజామాబాద్ కల్చరల్, జనవరి 3 : నగరంలోని కోటగల్లీకి చెందిన డాక్టర్ సాయిలక్ష్మి రచించిన 'బహుజన మహిళ కలలు' పుస్తకాని రాజ్‌భవన్‌లో గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ మంగళవారం ఆవిష్కరించారు. 75 మంది మహిళా రచయితలు, వారి వ్యక్తిగత కథలు, జీవిత అనుభవాలను పుస్తకంలో రూపొందించినట్లు పేర్కొన్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు ప్రముఖ రచయిత్రులు శారదా హన్మాండ్లు, రాజీవ, డాక్టర్ త్రివేణి తదితరుల అనుభవాల సాహితీ యాత్రను పుస్తకంలో పొందుపరిచారు. డాక్టర్ సాయిలక్ష్మి ప్రస్తుతం భీంగల్ మైనారిటీ కళాశాలలో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో తెలుగు లెక్చరర్‌గా పనిచేస్తున్నారు. డిచ్‌పల్లి మండలం గొల్లపల్లికి చెందిన సాయిలక్ష్మి కవియిత్రిగా అనేక కవితలు, పలు సామాజిక అంశాలపై రచనలు చేశారు. తెలంగాణ గాయత్రీ ధార్మిక సాహితీ సేవా సంస్థ ఇందూరు అధ్యక్ష, కార్యదర్శులు అరుణ, సౌమ్యశర్మ ఆమెను అభినందించారు.

పుస్తకాన్ని పరిశీలిస్తున్న గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్

ఘనంగా శారదమాత జయంతి

నిజామాబాద్ కల్చరల్, జనవరి 3 : నగరంలోని శివాజీనగర్‌లో ఉన్న రామకృష్ణ విద్యా నికేతన్‌లో శారదామాత 171వ జయంతిని బుధవారం నిర్వహించారు. ప్రముఖ ధార్మిక కవేత్త ఎస్ఎన్‌చారి ఆధ్వర్యంలో సామూహిక పారాయణం, యజ్ఞం, గీతాపారాయణం, భజనలు నిర్వహించారు. విద్యార్థులకు ఉపన్యాస, వ్యాస రచన పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి పుస్తకాలను బహూకరించారు.

చిక్కడ్‌పల్లిలో భారత్ వికసిత్ సంకల్ప యాత్ర

రుద్రూర్, జనవరి 3 : మండలంలోని చిక్కడ్‌పల్లిలో భారత్ వికసిత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కేంద్ర ప్రభుత్వ పథకాలను వివిధ శాఖల అధికారులు వివరించారు. అనంతరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ పుష్పలతా రమేశ్, గ్రామ కార్యదర్శి రాధిక, కారోబార్ అశోక్, భాస్కర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి పలువురి విరాళం

జక్రాన్‌పల్లి, జనవరి 3 : జక్రాన్‌పల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు మండల కో-ఆప్షన్ సభ్యుడు బుల్లెట్ అక్బర్‌ఖాన్ రూ.5,016, సర్పంచ్ జక్కం చంద్రకళా బాలకిషన్ రూ.20,116, ముదిరాజ్ చిన్న సంఘం రూ.5,000, నాయీ బ్రాహ్మణ సంఘం రూ.5,016, కాశిరెడ్డి సురేశ్ రూ.5 వేలు విరాళం అందజేశారు. వీటిని హైస్కూల్ డెవలప్‌మెంట్ కమిటీకి బుధవారం అందజేశారు. కార్యక్రమంలో పైపుల రాజారెడ్డి, ఎంపీటీసీలు రూపాల గంగారెడ్డి, వీడీసీ సభ్యులు పాల్గొన్నారు.

జిరాక్స్ మిషన్, ప్రింటర్ వితరణ

మోపాల్ (ఖిలీల్‌వాడి), జనవరి 3 : మండలంలోని ఎల్లమ్మకుంట గ్రామపంచాయతీకి మాజీ ఎంపీపీ యాదగిరి బుధవారం జిరాక్స్ మిషన్, ప్రింటర్‌ను వితరణ చేశారు. గ్రామపంచాయతీ అభివృద్ధికి సహాయ సహకారం అందించాలన్న ఉద్దేశంతో వీటిని వితరణ చేసినట్లు తెలిపారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు విద్యార్థుల ఎంపిక

ఇందల్వాయి, జనవరి 3 : జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో డీఎస్సీ క్రీడామైదానంలో అండర్-20 బాలబాలికల జిల్లా స్థాయి కబడ్డీ ఎంపిక పోటీలను మంగళవారం నిర్వహించారు. ఈ పోటీలకు జిల్లా నుంచి తెలంగాణ గిరిజన సంక్షేమ కళాశాల (బాలికల) -ఇందల్వాయి నుంచి ఆరుగురు విద్యార్థినులు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు అర్హత సాధించారు. ఈనెల 11 నుంచి 14వ తేదీ వరకు సిద్దిపేట్, గజ్వేల్‌లో నిర్వహించే 70వ రాష్ట్రస్థాయి కబడ్డీ సీనియర్స్ బాలికల చాంపియన్ షిప్ పోటీల్లో వీరు పాల్గొననున్నట్లు ప్రిన్సిపాల్ శ్రీలత, పీఈటీ సరిత, పీడీ శ్రుతి తెలిపారు. ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు.

రామాలయాన్ని దర్శించుకున్న టీటీడీ అధికారులు

నిజామాబాద్ కల్చరల్, జనవరి 3 : నగరంలోని సుభాష్‌నగర్‌లో ఉన్న రామాలయాన్ని టీటీడీ అళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్ట్ పర్యవేక్షకుడు భాగవతుల వంశీ కృష్ణామాచార్యులు మంగళవారం రాత్రి దర్శించుకున్నారు. అనంతరం ధనుర్మాస తిరుప్పావై ప్రాముఖ్యత గురించి వివరించారు. జిల్లా కేంద్రంలోని చక్రంగుడి సంపత్ కుమారాచార్యులు, రామాలయంలో సముద్రాల శ్రీధరాచార్యులు తిరుప్పావై 30 రోజుల ప్రవచనం చెప్పడానికి టీటీడీ ప్రాజెక్ట్ ఎంపిక చేసినట్లు తెలిపారు. నిజామాబాద్, నిర్మల్, సిరిసిల్ల తదితర ఆలయాల్లో తిరుప్పావై ప్రవచనాల పరిశీలనకు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఆలయ అర్చకుడు తులసీ మురళీధరాచార్యులు, ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు సరళ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు మీసేవ యూనియన్ నాయకుల శుభాకాంక్షలు

ఆర్మూర్‌టౌన్, జనవరి3: జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో బుధవారం మీసేవ యూనియన్ నాయకులు కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతును కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మీసేవ యూనియన్ నాయకులు క్షవిన్, శాయిద్, మీరా శ్రావణ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లోనూ రాణించాలి

క్రికెట్ కిట్లను అందజేస్తున్న సర్పంచ్ పద్మా రాజేశ్వర్

కమ్మర్‌పల్లి, జనవరి 3: విద్యతోపాటు క్రీడా రంగంలోనూ రాణించాలని మండలంలోని హాసాకొత్తూర్ సర్పంచ్ ఏనుగు పద్మా రాజేశ్వర్ అన్నారు. యువకులు, పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం క్రీడా పరికరాలను మంజూరు చేయగా బుధవారం జీపీ కార్యాలయం, ఉన్నత పాఠశాలలో స్పోర్ట్స్‌కిట్లను సర్పంచ్‌తోపాటు అతిథులు అందజేసి మాట్లాడారు. శారీరక దారుఢ్యం కోసం వ్యాయామ పరికరాలను అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏనుగు రాజేశ్వర్, పాలకవర్గ సభ్యులు రమేశ్, శ్రీనివాస్, నవీన్, మహేందర్‌గౌడ్, లక్ష్మీనారాయణచారి, కృష్ణకుమార్, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కమ్మర్‌పల్లి, జనవరి 3: మండలంలోని చౌట్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో 2024 పీఆర్‌టీయూ టీఎస్ క్యాలెండర్‌ను ఆసంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పొద్దుటూరి మోహన్‌రెడ్డి, వెంకటేశ్వర్ గౌడ్, గౌరవ అధ్యక్షుడు శంకర్ సమక్షంలో మండల విద్యాధికారి ఆంధ్రయ్య చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పొద్దుటూరి చంద్రశేఖర్, అంజాద్ సుల్తాన్, రాజేశ్వర్‌గౌడ్, బాల్‌రాజ్, శ్రీనివాసమూర్తి, రాధాకిషన్, గణేశ్, రోహిత్, జ్ఞానేశ్వర్, వర్ష, గంగాధర్, చారి, శ్రీనివాస్, నుస్రత్, కవిత పాల్గొన్నారు. కమ్మర్‌పల్లిలో తపస్ క్యాలెండర్, డైరీని మండల విద్యాధికారి ఆంధ్రయ్య చేతుల మీదుగా ఆవిష్కరించారు.

పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

భీమ్‌గల్, జనవరి 3: ఎయిడెడ్, సమగ్ర శిక్షా, కేజీబీవీ, యూఆర్ఎస్, ఆశ్రమ పాఠశాలలు, మైనారిటీ గురుకుల అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులకు వెంటనే పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి మల్క జనార్దన్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. రెండు నెలలుగా వేతనాలు లేక ఉపాధ్యాయులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

డ్రాయింగ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

మోర్తాడ్, జనవరి 3: ఇంటర్‌నేషనల్ లెవల్ ఆర్ట్‌కాంపిటేషన్ రంగోత్సవ్ సెలబ్రేషన్ ముంబై వారు నిర్వహించిన డ్రాయింగ్‌పోటీల్లో మోర్తాడ్ ఎలాలవాడ ప్రాథమి పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. వైష్ణవి, అద్నాన్, మధుమిత, వర్షిత, సహర్షిణి స్వర్ణప తకాలు, విశ్వ, ఆదిత్య రజత పతకాలు, అబ్బాస్, శ్రీకాంత్ కాంస్యపతకం సాధించారు. బుధవారం పాఠశాలలో పతకాలు, ప్రశంసపత్రాలను ప్రధానోపాధ్యాయుడు దండు గంగాధర్ అందజేసి అభినందించారు. ఉపాధ్యాయులు, ఆర్ట్స్ టీచర్ పాల్గొన్నారు.

అయోధ్య రామ మందిరం నుంచి కేశ్‌పల్లి గ్రామానికి అక్షింతలు రాగా.. సర్పంచ్ మైదం మహేశ్వర్‌గౌడ్, వీడీసీ ఆధ్వర్యంలో గ్రామస్తులు బుధవారం శోభాయాత్ర నిర్వహించారు. మహిళలు మంగళహారతులతో పెద్ద సంఖ్యలో శోభాయాత్రలో పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, ఉపసర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు, కోఆప్షన్ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, గ్రామస్థాయి అధికారులు పాల్గొన్నారు. నవీపేట మండలంలోని మద్దేపల్లిలో అయోధ్య రాముడి పూజిత అక్షింతల శోభాయాత్ర గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆర్మూర్ పట్టణంలోని పెద్ద బజార్‌లో ఇంటింటికి అయోధ్య రాముల వారి అక్షింతలను బీజేపీ నాయకులు పంపిణీ చేశారు.

– జక్రాన్‌పల్లి/నవీపేట/ఆర్మూర్‌టౌన్, జనవరి3

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠాపన

రెంజల్, జనవరి 3: దూపల్లి గ్రామంలో గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. వీడీసీ ఆధ్వర్యంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఉత్సవాలు బుధవారం ముగిశాయి. గ్రామ దేవతల విగ్రహాలను నందిపేట్ కేదారేశ్వర ఆశ్రమ వ్యవస్థాపకుడు మంగి రాములు మహరాజ్‌చే ప్రతిష్ఠించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ సాయిరెడ్డి, వీడీసీ అధ్యక్షుడు లింగన్న యాదవ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు భూమా రెడ్డి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

విగ్రహాలకు పూజలు నిర్వహిస్తున్న పండితులు, భక్తులు

నోట్ పుస్తకాల పంపిణీ

ఏర్గట్ల, జనవరి 3: సావిత్రీబాయి పూలే 193వ జయంతిని పురస్కరించుకొని మండలంలోని తాళ్లరాంపూర్ ప్రభుత్వ పాఠశాలలో పూలే, అంబేద్కర్ యువజన సంఘాల సభ్యులు 60 మంది విద్యార్థులకు బుధవారం నోట్ పుస్తకాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, యువజన సంఘాల సభ్యులు గోపి, ప్రవీణ్, దేవేందర్, రంజిత్, మహేందర్, సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల తనిఖీ

ఆర్మూర్‌టౌన్, జనవరి3: పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలను మంగళవారం రాత్రి ఎంఈవో రాజ్ గంగారాం తనిఖీ చేశారు. అనుమతి లేకుండా బయటికి వెళ్ల వద్దని, బయటి నుంచి ఎవరైన తిను బండారాలు తీసుకువస్తే తినవద్దని విద్యార్థులకు సూచించారు.

సావిత్రీబాయి పూలేకు ఘననివాళి

జిల్లాకేంద్రంలో సావిత్రీబాయి పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న మేయర్ నీతూకిరణ్, బీసీ ఉపాధ్యాయ సంఘం నాయకులు, బాల్కొండలో జిల్లా ఇంటర్ విద్యాధికారి రఘురాజ్

నమస్తే తెలంగాణ యంత్రాంగం, జనవరి 3 : భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయిని, బడుగు, బలహీనవర్గాల జీవితాల్లో విద్యా వెలుగులు నింపిన సామాజికవేత్త సావిత్రీబాయి పూలే జయంతిని జిల్లాలోని పలు మండలాలు, గ్రామాల్లో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహాలు, చిత్రపటాలకు పలువురు పూలమాలలు వేసి, సమాజ హితం కోసం ఆమె చేసిన కృషిని కొనియాడారు.

నగరశివారులోని గూపన్‌పల్లి జడ్పీహెచ్ఎస్‌లో హెచ్ఎం శకుంతలాదేవి సావిత్రీబాయి పూలే గురించి విద్యార్థులకు వివరించారు. సిరికొండ మండలం ముషీర్‌నగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సావిత్రీబాయి చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. టీయూలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో సావిత్రీబాయి చిత్రపటానికి ప్రిన్సిపాల్ ఆరతి, వివిధ విభాగాధిపతులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీయూ ఆవరణలో పీడీఎస్‌యూ నాయకులు, ఏబీవీపీ యూనివర్సిటీ ఉపాధ్యక్షుడు తోట సాయికృష్ణ ఆధ్వర్యంలో సావిత్రీబాయి జయంతిని నిర్వహించారు. నగరంలోని ఐటీఐ ప్రాంగణంలో ఉన్న సావిత్రీబాయి విగ్రహానికి బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు మాడవేడి వినోద్‌కుమార్, సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇందల్వాయిలోని బాలికల ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలలో పీడీఎస్‌యూ జిల్లా ప్రధానకార్యదర్శి కర్క గణేశ్ ఆధ్వర్యంలో సావిత్రీ బాయి జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, ప్రజాపంథా, పీడీఎస్‌యూ నాయకులు పాల్గొన్నారు. చందూర్ మండలంలోని లక్ష్మాపూర్ ప్రభుత్వ పాఠశాలలో సావిత్రీబాయి పూలే జయంతిని ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. వర్ని మండల కేంద్రంలో సీపీఎం కార్యాలయంలో నాయకుడు నన్నేసాబ్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి జయంతిని నిర్వహించారు. నాయకులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాల్కొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రఘురాజ్ హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. రాష్ట్రస్థాయి బీచ్‌వాలీబాల్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థులు ఆకాశ్, విజ్ఞాన్, రాజును అభినందించారు. వేల్పూర్‌లో బీసీ జాతీయ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మొండి అశోక్ ఆధ్వర్యంలో సావిత్రీబాయి పూలే జయంతి నిర్వహించారు. మోర్తాడ్ భవిత భవనం, పాలెం ప్రాథమికోన్నత పాఠశాల, భీమ్‌గల్ మండలంలోని జాగిర్యాల్ పాఠశాల, ఆర్మూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద, బోధన్ పట్టణంలోని మెప్మా కార్యాలయం, నందిపేట్, మాక్లూర్ మండలంలోని దాస్‌నగర్ మహాత్మాజ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, ముప్కాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సావిత్రీబాయిపూలే జయంతి నిర్వహించారు.

బోధన్ మెప్మా కార్యాలయంలో ..

ఇందల్వాయి బాలికల ట్రైబల్ వెల్ఫేర్ స్కూల్‌లో సావిత్రీబాయి జయంతి వేడుకలు ..

వేల్పూర్‌లో సావిత్రీబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు

ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి.,
ఆర్మూర్ శాఖ, జి॥ నిజామాబాద్ (తెలంగాణ రాష్ట్రం)
స్వాధీనత ప్రకటన (రూల్ 8(i)) (సెక్యూరిటీ రూల్స్)

ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లి., ఆర్మూర్ శాఖ యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకంచారు.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్టు చట్టం 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్టు (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 లోని రూలు 3తో చదువుకోవల్సిన సెక్షన్ 13 (2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు సదరు నోటీసులో తెలిపిన రూ॥ 13,92,796.80 (అక్షరాల రూపాయలు పదమూడు లక్షల తొంభై రెండు వేల ఏడువందల తొంభై ఆరు మరియు ఎనభై పైసలు మాత్రమే) లను మరియు తేది 01-11-2022 నుండి దానిపై వడ్డీ మరియు ఖర్చులు చెల్లించవలసిందిగా ఋణగ్రహీతలు అయిన 1. శ్రీ దుడిగాము శివకుమార్ తం॥ రాజారం, (ఎ). ఇ. నెం. 1-125/5/9, కోటార్మూర్, ఆర్మూర్, (బి). క్యా. నెం. ఎమ్‌ఎస్59, పిఎ టౌన్‌షిప్ కాలనీ, మనూరు, భమ్మెర జిల్లా. 2. శ్రీమతి దుడిగాము రాజమణి, భర్త॥ శివకుమార్, ఇ.నెం.1-125/5/9, కోటార్మూర్, ఆర్మూర్ గార్లను కోరుతూ, తేదీ: 03-11-2022న ఒక డిమాండ్ నోటీసు జారీ చేశారు.

సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున ఋణగ్రహీతలకు / హామీదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా ప్రకటించునది ఏమనగా సదరు చట్టంలోని రూలు 8తో చదువుకోవల్సిన సదరు సెక్షన్ 13 (4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ, దిగువ సంతకదారుడు, దిగువ వివరించబడిన ఆస్తిని, తేదీ: 29 డిసెంబర్ 2023 రోజున స్వాధీనపర్చుకోవడం జరిగింది.

ఇందుమూలముగా ముఖ్యంగా ఋణగ్రహీతలను / హామీదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించునది ఏమనగా, సదరు ఆస్తితో ఎవ్వరు ఎలాంటి లావాదేవీలను చేయరాదు. సదరు ఆస్తితో జరిపే ఎట్టి లావాదేవీలైన రూ॥ 13,92,796.80 (అక్షరాల రూపాయలు పదమూడు లక్షల తొంభై రెండు వేల ఏడువందల తొంభై ఆరు మరియు ఎనభై పైసలు మాత్రమే) మరియు తేది 01-11-2022 నుండి దానిపై వడ్డీ మరియు ఇతర ఖర్చులతో గల బకాయి మొత్తానికి, ది గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లి., ఆర్మూర్ శాఖ యొక్క చార్జీకి లోబడి ఉంటాయి.

-: స్థిరాస్తి వివరములు :-

ఆస్తి వివరాలు : ఆర్. సి. సి పైకప్పు గల ఇల్లు.
ఎవరిపేరిట యున్నది : శ్రీ దుడిగాము శివకుమార్, తం॥ రాజారం.
ఇంటి / ప్లాటు నంబరు : ఇ. నెం.1-125/5/9, సర్వే నెం.182/1,
వీధి/గ్రామము : పాత నిర్వుల గార్డెన్ ఫంక్షన్ హాల్ దగ్గర, వేంకటేశ్వర గుడి, కోటార్మూర్
పట్టణం / మండలం : పెర్కిట్ గ్రామ పంచాయతీ, ఆర్మూర్, నిజామాబాద్ జిల్లా.
విస్తీర్ణము : 138.05 చదరపు గజములు (115.42 చదరపు మీటర్లు), ప్లింత్ ఏరియా 2180.10 చదరపు ఫీట్లు

-: హద్దులు :-

తూర్పు : 33 ఫీట్ల వెడల్పు గల రోడ్డు
పడమర : ప్లాట్ నెం. 47 (పార్ట్)
ఉత్తరం : ప్లాట్ నెం. 46
దక్షిణం : 33 ఫీట్ల వెడల్పు గల రోడ్డు

స్